# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం 05 ఫిబ్రవరి 2026 | www.balagamtv.com | పేజీలు 4


## మేడారంలో బాలికపై లైంగిక దాడిపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

మేడారంలో ఇటీవల ముగిసిన సమ్మక్క--సారలమ్మ జాతరలో 13 ఏళ్ల బాలికపై లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిషన్ ప్రకటించింది. ఈ ఘటనకు సంబంధించిన మీడియా, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను సుమోటోగా స్వీకరించినట్లు ఎన్సీడబ్ల్యూ వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఐదుగురు యువకులు బాలికపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలు మీడియాలో వచ్చినట్లు కమిషన్ పేర్కొంది. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విచారణ కమిటీకి జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డెలినా ఖోంగ్‌దుప్ అధ్యక్షత వహిస్తారు. సీనియర్ కోఆర్డినేటర్ కంచన్ ఖట్టర్ సభ్యురాలిగా ఉంటారు. ఫిబ్రవరి 5 నుంచి కమిటీ విచారణ ప్రక్రియను ప్రారంభించనుంది. అవసరమైతే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) నుంచి న్యాయవాది సహాయాన్ని కూడా తీసుకోనున్నట్లు కమిషన్ తెలిపింది. ఘటనకు దారితీసిన పరిస్థితులు, స్థానిక అధికారుల స్పందన, భద్రతా ఏర్పాట్లలో లోపాలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక సమర్పించనుంది.

# మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతు భరోసా



- రానున్న బడ్జెట్‌లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు
- కేసీఆర్ ఎవరికి జాతిపిత..?
- కడుపులో విషం పెట్టుకొని నల్లగొండకు నిర్లక్ష్యం
- బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్లు దక్కవ్
- మిర్యాలగూడ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

బలగం టీవి, మిర్యాలగూడ



మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతులకు పెట్టుబడి సహాయం పథకం రైతు భరోసా' అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రానున్న బడ్జెట్‌లో మరింత మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మున్సిపాలిటీలను అద్దంలా తీర్చిదిద్దుతామని తెలిపారు. మిర్యాలగూడలో 200 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లా మహిళా సమాఖ్యకు 1138 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన- ప్రగతి బాట' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నబియ్యం పంపిణీ, బోనస్, ఉచిత విద్యుత్ పథకాల గురించి ప్రస్తావిస్తూ, దేశంలోనే రైతుల సంక్షేమానికి అత్యధికంగా ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వమని పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరులో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తవగానే రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని మరోసారి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. గత పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించిన సీఎం, ప్రస్తుతం 3.15 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో రేషన్ కార్డులపై ఇచ్చిన దొడ్డు బియ్యం పశువుల దాణాగా మారిందన్నారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని గత ప్రభుత్వం వ్యాఖ్యానించిందని, తాము మాత్రం సన్నధాన్యం సాగు చేస్తే బోనస్ ఇస్తామని చెప్పామని అన్నారు. ఇప్పటివరకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని వెల్లడించారు.

పదేళ్ల పాలనలో తెలంగాణను దోచుకున్నారని, ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రజల గోప్యతను ఉల్లంఘించారని ప్రతిపక్షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లి పరిస్థితిని కూడా పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షాలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని, లేకపోతే స్థానిక సంస్థల్లో పనులు నిలిచిపోతాయని హెచ్చరించారు. ప్రజల ఆత్మాభిమానాన్ని కాపాడే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు?? ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో విపక్షాల ఆందోళన

- వాయిదా పడిన ప్రధాని మోదీ ధన్యవాద ప్రసంగం



బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభలో బుధవారం విపక్షాలు భారీ నిరసన చేపట్టాయి. స్పీకర్ పోడియం వద్దకు, అలాగే ప్రధాని నరేంద్ర మోదీ కూర్చునే సీటు సమీపానికి పలువురు ఎంపీలు చేరుకుని ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా ఎంపీలు కూడా పాల్గొన్నారు. విపక్షాల ఆందోళన తీవ్రత పెరగడంతో సభను వాయిదా వేయాల్సి వచ్చింది. దీంతో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ చేయాల్సిన ప్రసంగం కూడా వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం బుధవారం సాయంత్రం ప్రధాని సభలో మాట్లాడాల్సి ఉంది. అయితే సాయంత్రం ఐదు గంటల తర్వాత సభ ప్రారంభమైన వెంటనే విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగడంతో సభను గురువారానికి వాయిదా వేశారు. ప్రధాని ప్రసంగం కూడా గురువారమే జరిగే అవకాశముందని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి.

సభలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత సైన్య మాజీ అధిపతి ఎం.ఎం. నరవాణే రచించిన పుస్తకంలోని కొన్ని అంశాలను ప్రస్తావించేందుకు ప్రయత్నించారు. అయితే స్పీకర్ ఇందుకు అనుమతి ఇవ్వలేదు. దీనితో రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు సభలో నిరసన చేపట్టారు. బుధవారం ఉదయం నుంచే ఈ ఆందోళన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సభ పలుమార్లు వాయిదా పడింది. ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీ బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ సభకు వస్తే ఆ పుస్తకాన్ని ఆయనే స్వయంగా అందిస్తానని అన్నారు. అయితే ప్రధాని సభకు వస్తారని తాను భావించడం లేదని వ్యాఖ్యానించారు.

**రాహుల్ గాంధీ వర్సెస్ కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు**

అదే సమయంలో పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్ గాంధీకి, కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టుకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. రవనీత్‌ను రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలతో దుయ్యబట్టారు. దీనికి రవనీత్ సింగ్ కూడా ఘాటుగా స్పందించారు. అయితే రాహుల్ వ్యాఖ్యలను బీజేపీకి చెందిన సిక్కు ఎంపీలు ఖండించారు.నికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ చేయాల్సిన ప్రసంగం కూడా వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం బుధవారం సాయంత్రం ప్రధాని సభలో మాట్లాడాల్సి ఉంది. అయితే సాయంత్రం ఐదు గంటల తర్వాత సభ ప్రారంభమైన వెంటనే విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగడంతో సభను గురువారానికి వాయిదా వేశారు. ప్రధాని ప్రసంగం కూడా గురువారమే జరిగే అవకాశముందని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి.

# కొత్త విద్యుత్ కనెక్షన్లలో మార్పులు



- రైతుల నుంచి ఓఆర్‌సీ ఫీజు రద్దు
- గేటెడ్ కమ్యూనిటీల్లో వ్యక్తిగత మీటర్లకు అనుమతి
- ఇక నుంచి అన్ని ఆన్‌లైన్లోనే
- గెజిట్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ కొత్త కనెక్షన్ల జారీలో భారీ మార్పులు చోటుచేసు కోనున్నాయి. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) జారీ చేసిన కొత్త మార్గదర్శకాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. వినియోగదారుల అభ్యర్థన మేరకు వారికి పారదర్శక సేవలను అందించేం దుకు అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత, విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 181లోని సబ్-సెక్షన్ (1) ప్రకారం సవరణలు చేసినట్టు పేర్కొన్నారు. ఈ గెజిట్ గురువారం నుంచి అమల్లోకి రానుంది. కొత్త నిబంధనల ప్రకారం కనెక్షన్ల కోసం కరెంట్ ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ వినియోగదారులకు తప్పనుంది. ఎస్టిమేషన్ల పేరిట కాంట్రాక్టర్లు, అధికారుల అక్రమ దందాకు తెరపడనుంది. గతంలో విద్యుత్ స్తంభాలు, లైన్ల కోసం వినియోగదారుల నుంచి దూరాన్ని బట్టి ఒక్కో రీతిలో ఫీజు వసూలు చేసేవారు. ఇకపై ఫిక్స్‌డ్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. కొత్త కనెక్షన్ కావాలనుకునే వారు ఇకపై భౌతిక పత్రాలతో అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. సంబంధిత డిస్కం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డ్, సంబంధిత ఆస్తి తాలుకు రుజువులు వంటి అవసరమైన సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది. వినియోగదారుడి దరఖాస్తు ఏ దశలో ఉందో ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ట్రాక్ చేయవచ్చు. అధికారుల నిర్లక్ష్యం వల్ల జాప్యం జరిగితే ఆటోమేటిక్‌గా ఉన్నతాధికారులకు సమాచారం చేరుతుంది.

సవరించిన నిబంధనల ప్రకారం కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకునే రైతులకు భారీ ఊరట లభించనుంది. ఇక నుంచి రైతులు కిలోవాట్‌కు రూ.1,000 చొప్పున ఎన్ని కిలోవాట్ల సామర్థ్యం కలిగిన కనెక్షన్లు కావాలనుకుంటే ఆ మేరకు చార్జీలు చెల్లిస్తే సరిపోతుంది. అదనపు చార్జీలంటూ అక్రమంగా వసూలు చేయడానికి వీలుండదు. గతంలో రైతులకు మోటారు నుంచి మూడు విద్యుత్ స్తంభాల వరకు ఉచితంగా ఇచ్చేవారు. అంతకంటే ఎక్కువగా ఉంటే ఔట్ రైట్ కంట్రిబ్యూషన్ (ఓఆర్‌సీ) పేరిట రూ.45 వసూలు చేసేవారు. ఇక నుంచి రైతులు ఓఆర్‌సీ చెల్లించాల్సిన అవసరం లేదు.

మిగితా 2వ పేజీలో

# 14 వార్డులు ఏకగ్రీవం

- కాంగ్రెస్‌కు 12, బీఆర్ఎస్‌కు 2
- వివరాలు వెల్లడించిన ఎన్నికల సంఘం




బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

మున్సిపల్ ఎన్నికల్లో 14 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల్లోని 2,996 వార్డులకు సంబంధించి నామినేషన్ల తుది వివరాలను ఎన్నికల సంఘం అధికారులు బుధవారం వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా 12 వార్డులను కైవసం చేసుకోగా, రెండు వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్లో ఒకటి, కోదాడలో మూడు వార్డులు, వికారాబాద్ మున్సిపాల్టీలో రెండు వార్డుల్లో ఏకగ్రీవ ఫలితాలొచ్చాయి. మహబూబ్ నగర్, రామగుండం కార్పొరేషన్లలో ఒకటి చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు ఏకగ్రీవమయ్యాయి.

1). ఆలంపూర్, 10వవార్డు, పి. విక్రమ్ బీఆర్ఎస్
2). చౌటుపల్ ,17వవార్డు, చింతల ఉమామహేశ్వరి (కాంగ్రెస్)
3).ఎదులాపురం, 15వ వార్డు , తమ్మినేని మంగతాయి (కాంగ్రెస్)
4).హాలియా, 10వార్డు చంద్రకళ పిల్లి (కాంగ్రెస్)
5).హుజూర్ నగర్, 3వ వార్డు (బీసీ మహిళ) ఎస్. నాగలక్ష్మి (కాంగ్రెస్) ఏకగ్రీవం
6).కోదాడ, 11వ వార్డు దేవరపల్లి మల్లేశ్వరి (కాంగ్రెస్)
7). కోదాడ, 21వార్డు, కట్టెబోయిన జ్యోతి (కాంగ్రెస్)
8).కోదాడ, 31 వార్డు, యెర్నేని కుసుమ కుమారి (కాంగ్రెస్)
9). మహబూబ్ నగర్ కార్పొరేషన్, 58వ వార్డు, బి. రమాదేవి(కాంగ్రెస్)
10) మెదక్, 32వవార్డు, జి. మానస (కాంగ్రెస్)
11). రామగుండం కార్పొరేషన్, ఒకటోవార్డు, మడిపెల్లి విజయ (కాంగ్రెస్)
12). వికారాబాద్, ఒకటోవార్డు, అనంత్ రెడ్డి పటోల్ల (కాంగ్రెస్)
13). వికారాబాద్, 15వవార్డు, పి. విజయలక్ష్మి (బీఆర్ఎస్)
14). యాదగిరిగుట్ట, పదోవార్డు గుండ్లపల్లి వాణి (కాంగ్రెస్)

# ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారలేదు



- అందుకు ఆధారాల్లేవు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరినట్టు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తేల్చారు. సంజయ్‌కుమార్‌పై అనర్హత వేటు వేయాలంటూ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేశారు. పార్టీ ఫిరాయింపుల కేసులో

ఎమ్మెల్యేకు క్లీన్‌చిట్ ఇచ్చారు. బుధవారం అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో అనర్హత పిటిషన్‌పై స్పీకర్ విచారణ జరిపారు. ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినట్టు తగిన ఆధారాలు లేవంటూ అనర్హత పిటిషన్‌ను కొట్టివేశారు. ఫిరాయింపుల కేసులో ఇప్పటి వరకు ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, కృష్ణమోహన్‌రెడ్డి, టి. ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాద య్య, తాజాగా సంజయ్ కుమార్‌లకు ఊరట లభించింది. ఇంకా కడియం శ్రీహరి, దానం నాగేందర్ అనర్హతపై విచారణ పెండింగ్‌లోనే ఉంది.

**నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే : సంజయ్‌కుమార్**

'నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. ఆ పార్టీ నుంచే గెలిచా. నా జీతం నుంచి ప్రతి నెలా రూ. 5000 బీఆర్ఎస్ పార్టీకి ఇస్తున్నా. అసెంబ్లీలో బీఆర్ఎస్ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్‌ను, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది అభివృద్ధి కోసమే ఆరాటం. నాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా ఇండిపెండెంట్ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తా. జగిత్యాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా, జగిత్యాల అభివృద్ధికి మద్దతుగా ఉన్న అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించండి. జగిత్యాల పట్టణాన్ని ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తా'

## స్పీకర్ తీర్పులు ప్రజాస్వామ్యానికి దెబ్బ

- రాజ్యాంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2వ పేజీలో

## వెలుగులోకి కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా అవినీతి బాగోతం

- ఇది సీఎం రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ అవినీతిని బయటపెట్టేది బీఆర్ఎస్ పార్టీనేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) మరోసారి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హడావిడిగా వ్యవహరిస్తుండటంపై అనుమానం వచ్చి లోతుగా పరిశీలించగా, కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా కంపెనీకి సంబంధించిన భారీ అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. ఈ సంస్థ సీఎం రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ అని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత పది రోజులుగా వరుసగా మాజీ మంత్రి హరీష్‌రావు, తనతో పాటు రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావు, చివరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను విచారణలకు పిలవడం వెనుక డైవర్షన్ రాజకీయాలు ఉన్నాయనే అనుమానం కలిగిందన్నారు. ఎందుకీ హడావిడి? ఎందుకీ కవర్ డ్రైవ్‌లు? అని ఆలోచిస్తే సీఎం రేవంత్ రెడ్డి పెద్ద బినామీ వ్యవహారం బయటపడిందని తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాదని, బినామీ చీఫ్ మినిస్టర్ అని అందరికీ తెలుసని వ్యాఖ్యానించిన కేటీఆర్.. ఇప్పుడు ఆయన బినామీ మాస్టర్ అని నిరూపించే ఆధారాలు బయటపడ్డాయని అన్నారు. తమపై నోటీసులు ఇవ్వడం ఈ అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకేనని ఆరోపించారు.

సీఎం ఉపయోగిస్తున్న టీఎస్07ఎఫ్ఎఫ్0009 నంబర్ గల ల్యాండ్ క్రూజర్ కారు కూడా కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉందని కేటీఆర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి కాకముందే రేవంత్ ఈ కారును వినియోగించారని, దాదాపు రూ.2.5 కోట్ల విలువైన ఈ కారును ఖూాక్ష్మ కంపెనీ ఎందుకు కొనిచ్చిందని ప్రశ్నించారు. ఐటీ శాఖ విచారణలో ఖూాక్ష్మ నుంచి రేవంత్‌కు సంబంధించిన భూపాల్ ఇన్‌ఫ్రా కంపెనీకి భారీగా నిధులు బదిలీ అయినట్లు వెల్లడైందన్నారు.

**2018లోనే ఐటీ దాడులు**

2018లోనే కంపెనీపై ఐటీ దాడులు జరిగాయని, 2023 నాటికి ఆ సంస్థ దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఉద్యోగులకు జీతాలు చెల్లించే స్తోమత లేని కంపెనీకి సీఎం అయిన తర్వాత రూ.6 వేల కోట్ల విలువైన ప్రభుత్వ పనులు ఎలా అప్పగించారని ప్రశ్నించారు. ఈ అంశంపై ఇప్పటికే సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిందని గుర్తు చేశారు. దివాళా తీసిన కంపెనీకి వేల కోట్ల పనులు కట్టబెట్టిన వ్యవహారంపై విచారణ జరపాలని జనవరి 23న సుప్రీంకోర్టు ఆదేశించినట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'సర్' వల్లే 150 మంది మృతి

- కేంద్ర ఎన్నికల సంఘంపై సీఎం మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు



బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్‌లో అమలు చేస్తున్న 'సర్' కారణంగా రాష్ట్రంలో 150 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు ఆమె ఫిర్యాదు చేశారు. 'సర్' విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మమతా బెనర్జీ మూడు రోజులుగా ఢిల్లీలోనే ఉంటున్నారు. సోమవారం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన ఆమె, బుధవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్‌ను

మిగితా 2వ పేజీలో



## ఏసీబీకి చిక్కిన కూకట్‌పల్లి జోనల్ సూపరింటెండెంట్ ఇంజినీర్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భారీ లంచం డిమాండ్ చేసిన ఓ అవినీతి అధికారి ఏసీబీ వలలో చిక్కాడు. హైదరాబాద్ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో రూ.15 లక్షల లంచం తీసుకుంటుండగా జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ చిన్నారెడ్డిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనలో ఆయనతోపాటు కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్‌కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఏసీబీ రంగారెడ్డి జోన్ అధికారి ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్, కూకట్‌పల్లి, మూసాపేట్ ప్రాంతాలకు సంబంధించిన చెరువుల క్లియరింగ్, నిర్వహణ పనులు గతేడాది ఓ కాంట్రాక్టర్‌కు బిడ్డింగ్‌లో వచ్చాయి. ఈ పనులకు సంబంధించి మూడు ప్యాకేజీల బిల్లులు పెండింగ్‌లో ఉండగా.. వాటి మొత్తం సుమారు రూ.1.40 కోట్లుగా ఉంది. ఈ బిల్లులను ప్రాసెస్ చేసి అప్రూవల్ ఇవ్వాలంటే రూ.40 లక్షలు లంచంగా ఇవ్వాలని ఎస్ఈ చిన్నారెడ్డి డిమాండ్ చేసినట్టు కాంట్రాక్టర్ ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. అయితే అంత పెద్ద మొత్తం ఇవ్వలేనని చెప్పడంతో చివరకు రూ.30 లక్షలకు బేరం కుదిరిందని, అందులో ముందుగా రూ.15 లక్షలు, పని పూర్తయ్యాక మరో రూ.15 లక్షలు ఇవ్వాలని ఒప్పందం కుదిరినట్టు కాంట్రాక్టర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్ నుంచి కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో చిన్నారెడ్డి రూ.15 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేశారు. ఎస్ఈ, కంప్యూటర్ ఆపరేషన్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

**ఏసీబీకి పట్టుబడిన డిప్యూటీ ఈవో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్**

బండ్లగూడలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీస్‌లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. వివరాల్లోకెళ్తే.. నగరంలోని ఓ ప్రయివేట్ పాఠశాలను ఎస్ఎస్‌సి బోర్డు పరీక్షా కేంద్రాల జాబితా నుంచి తొలగించకుండా ఉండేందుకు, అధికారిక

మిగితా 2వ పేజీలో

# సనాతన ధర్మంపై దాడులను సహించం

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- మహబూబ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం



బలగం టీవి, మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపకపోవడం దురదృష్టకరమన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఆలయ భూముల ఆక్రమణ జరుగుతుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సారిగా తెలంగాణకు వచ్చిన నితిన్ నబీన్, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనంలో పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని, ఉద్యమంలో పోరాడిన వీరులకు నమస్కరిస్తున్నానని నితిన్ నబీన్ అన్నారు. కొన్ని వర్గాలను సంతృప్తిపరచడానికే కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, ముఖ్యంగా ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. వక్ఫ్ బోర్డు బలోపేతానికి ప్రయత్నిస్తూనే ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో కోత విధిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నితిన్ నబీన్ మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.

**బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్**

రాష్ట్రంలో కమీషన్ల పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని నితిన్ నబీన్ ఆరోపించారు. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. అవినీతి, కమీషన్లతో నడిచే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

**తెలంగాణకు కేంద్రం భారీ నిధులు**

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సముచిత స్థాయిలో నిధులు మంజూరు చేస్తోందని నితిన్ నబీన్ తెలిపారు. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి రూ.5,400 కోట్లకు పైగా కేటాయించామని, మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు మంజూరు చేశామని చెప్పారు. రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోందని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతోందన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు గెలుపే లక్ష్యంగా పని చేయాలని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## అండర్-19 ప్రపంచకప్‌లో ఫైనల్‌కు భారత్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

అండర్-19 ప్రపంచకప్‌లో భారత యువ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. బుధవారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన రెండో సెమీ ఫైనల్లో ఆఫ్ఘనిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రికార్డు స్థాయి ఛేజింగ్‌తో భారత్ తుదిపోరుకు అర్హత సాధించింది. ఫిబ్రవరి 6న ఇదే వేదికపై జరిగే ఫైనల్లో భారత్, ఇంగ్లండ్‌తో తలపడనుంది. 311 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 41.1 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి ఛేదించింది. కీలక సెమీ ఫైనల్లో ఓపెనర్ ఆరోన్ జార్జ్ (104 బంతుల్లో 115) అద్భుతమైన సెంచరీతో జట్టు విజయానికి బాటలు వేశాడు. 15 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన జార్జ్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడి విజయాన్ని ఖాయం చేశాడు. మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 68) విధ్వంసకర హాఫ్ సెంచరీతో శుభారంభం అందించాడు. రెండు సార్లు క్యాచ్‌లు జారవిడిచిన అవకాశాన్ని సూర్యవంశీ పూర్తిగా వినియోగించుకున్నాడు. అనంతరం కెప్టెన్ ఆయుష్ మాత్రే (39 బంతుల్లో 62) వేగవంతమైన ఇన్నింగ్స్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు.

# ఫిరాయింపులతో కాంగ్రెస్ రాజకీయ వ్యభిచారం..

- **కంద్రమంత్రి బండి సంజయ్.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యభిచారం చేస్తోందని , పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పష్టమైన ఆధారాలున్నా, ఆధారాల్లేవంటూ శాసనసభ స్పీకర్ ఫిరాయింపుల కేసులను కొట్టివేయడం దుర్మార్గమని, ఇలాంటి తీర్పులతో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందని, రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిపై మచ్చ పడుతోందని,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లకి కేంద్రమంత్రి బండి సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ

"స్పీకర్ సార్... మీరు నిజాయితీ పరులు. కానీ మీపై కాంగ్రెస్ ఒత్తిడి తెస్తోందని, ఫిరాయింపు ఎమ్మెల్యేలు గాంధీభవన్‌లోనే సంసారం చేస్తున్నారని. జిల్లా కాంగ్రెస్ కార్యాలయాల్లో సమావేశాలు పెడుతు, వాళ్ల చేతికే బి.ఫాంలు ఇస్తున్నారని అన్నారు. ఇవన్నీ కళ్ల ముందే జరుగుతున్నా పార్టీ మారలేదని కేసులు కొట్టివేయడం ప్రజాస్వామ్యానికి ద్రోహం అని,ఇలాంటి తీర్పులతో చరిత్రలో మీరు మసకబారిపోతారు" అని అన్నారు..

'మీ నియోజకవర్గానికి వచ్చే ఎమ్మెల్యేలను నిలదీయండని, మీరు ఏ పార్టీ తరపున వచ్చారు, ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటేయాలి, ఏ అభ్యర్థిని గెలిపించాలి, ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీ కండువా కప్పుకుని మళ్లీ ఎందుకు ఓట్లు అడుగుతున్నారు' అని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

**సిరిసిల్లలో అభివృద్ధి శూన్యం**



సిరిసిల్ల మున్సిపాలిటీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని ఆరోపించారు. వర్షం వస్తే గల్లీలన్నీ మునిగిపోతున్నాయని, చివరకు జిల్లా కలెక్టరేట్ కూడా నీళ్లలో మునిగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పేరిట ఎస్టీపీ నిర్మాణం వల్ల గ్రామాల్లోకి మురుగు నీళ్లు వస్తున్నాయని అన్నారు.వస్త్ర పరిశ్రమ మొత్తం సిరిసిల్లలో ఉంటే,నూలు (యారన్) డిపోను వేములవాడలో పెడతారా ఎవరైనా, డిపో ఈడ పెడితే వాళ్ల కమీషన్లన్నీ తెలుస్తదని ఆడ పెట్టిర్రు అని, ప్రతి కిలో పై కాంగ్రెస్ నేతలు కమిషన్లు తీసుకుంటున్నారని అన్నారు.టెక్స్టైల్ పార్క్ పూర్తిగా నిర్వీర్యమైందని, 220 యూనిట్లు ఉండాల్సిన చోట కేవలం పది షెడ్లలోనే పని జరుగుతోందని అన్నారు . నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు.ఏడు శివారు గ్రామాలను బలవంతంగా సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం చేసి, ప్రజలకు ఉపాధి హామీ లేకుండా చేశారని అన్నారు. విలీనాన్ని రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ హామీని విస్మరించిందన్నారు. పైగా ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్‌లు పెంచి ప్రజలపై భారం మోపిందని అన్నారు.

**కేంద్ర నిధుల దుర్వినియోగం**

14, 15వ ఆర్థిక సంఘాల ద్వారా సిరిసిల్లకు దాదాపు రూ.29 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.50 కోట్లు, స్వనిధి ద్వారా రూ.21.52 కోట్లు, స్వచ్ఛ భారత్ ద్వారా రూ.44 లక్షలు కేంద్రం ఇచ్చిందని కానీ ఆ నిధులను సక్రమంగా వినియోగించకుండా కమిషన్లకు కరిగించారని ఆరోపించారు. 'నిధులు ఇచ్చేది కేంద్రం, ప్రగతి మాది, కమీషన్లు వాళ్లవి, పైసలు మావి, సోకులు వాళ్లవి, ఇలాంటి వాళ్లకు మళ్లీ ఓట్లు వేస్తారా?' అని ప్రశ్నించారు.

**బిఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలోకి రండి**

"మరి నువ్వేం చేశావు కేటీఆర్, మా కార్యకర్తలను కొట్టి జైలుకు పంపిస్తావా, బిడ్డా... నీ సంగతి చూస్తా అని,తాను ప్రజల చేత 2.26 లక్షల ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందానని, ప్రజలు నీకంటే నాపైనే ఎక్కువ నమ్మకం ఉంచారు అని అన్నారు. మళ్లీ వచ్చి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కేటీఆర్ బండారం అంతా బయటపెడతానని హెచ్చరించారు.ఇటీవల భారీ వర్షాలతో పేద ప్రజలు ముంపునకు గురైతే, వారిని కాపాడే సోయి కేటీఆర్‌కు ఉందా? అని ప్రశ్నించారు. నేను స్వయంగా హెలికాప్టర్ తెచ్చి ముంపు బాధితులను రక్షించాను. కేంద్రం నుంచి నిధులు తెచ్చి ప్రజల కోసం కష్టపడ్డాను అన్నారు కేటీఆర్ మాత్రం కేంద్ర నిధులను దారి మళ్లించి కమీషన్లు దోచుకున్నారని ఆరోపిం చారు. ప్రజల కష్టాలు పట్టించుకోని నాయకత్వమే బీఆర్ఎస్ అని అన్నారు.మీ కష్టాలను బీఆర్ఎస్ పట్టించుకోదు. ఎన్నికల్లో మిమ్మల్ని ఆదుకునే పరిస్థితి ఆ పార్టీకి లేదని, కష్టమొస్తే ఆదుకునేది బీజేపీనే, నేను మీకు అండగా ఉంటా, బీజేపీలోకి రండిని బీఆర్ఎస్ కార్యకర్తలకి పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏది ఒకటి అమలు కాలేదని అన్నారు.

# మహిళలు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా సంప్రదించండి

- **సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు.**
- **విద్యాసంస్థలల్లో ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో యాక్ట్ /లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమాలు.**
- **మహిళలను వేధిస్తున్న పోకిరీలపై జనవరి నెలలో 02 కేసులు , 04 పెట్టి కేసులు నమోదు.**
- **జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జనవరి నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 02 ఎఫ్ఐఆర్,04 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..... విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత



సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపారు.

**ఏసీబీకి చిక్కిన**

# కూకట్‌పల్లి జోనల్ సూపరింటెండెంట్ ఇంజినీర్

(మొదటి పేజీ తరువాయి)

పని నిమిత్తం బాధితుడిని జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ రూ.10వేల లంచం డిమాండ్ చేశారు. దాంతో బాధితుడు ఏసీబీ దృష్టికి తీసుకెళ్లారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. బుధవారం తన కార్యాలయంలో బాధితుడి నుంచి శివప్రసాద్ రూ.10వేలు తీసుకుంటుండగా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. తన విధులను నిజాయితీగా నిర్వర్తించకుండా, అక్రమ మార్గంలో లబ్ధి పొందేందుకు ప్రయత్నించిన శివప్రసాద్‌ను అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితుడిని నాంపల్లిలోని స్పెషల్ జడ్జి ఫర్ ఎస్పీఈ అండ్ ఏసీబీ కేసుల న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్టు వెల్లడించారు.

# స్పీకర్ తీర్పులు ప్రజాస్వామ్యానికి దెబ్బ

- **రాజ్యాంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**బలగం టీవీ, హైదరాబాద్**



రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) తీవ్రంగా విమర్శించారు. ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను తెలంగాణ శాసనసభ స్పీకర్ కొట్టివేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. స్పీకర్ తీర్పులు రాజ్యాంగంపై, దాని విలువలపై తీవ్ర దాడిగా మారాయని వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఉదంతాన్ని ప్రస్తావించిన కేటీఆర్.. ముఖ్యమంత్రి సమక్షంలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రజాసాక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయని అన్నారు. అలాంటి సందర్భంలో సాక్ష్యాలు లేవని చెబుతూ అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అవివేకమని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పులు, ప్రజల తీర్పును బేఖాతరు చేస్తూ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడం ద్వారా స్పీకర్ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యే ఉనికిని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే టీ. జీవన్‌రెడ్డి స్వయంగా వ్యతిరేకిస్తున్నా, స్పీకర్ కుర్చీకి గౌరవం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత ఎదుర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వం, అనివార్య ఉపఎన్నికల భయంతోనే ఈ విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందన్నారు. ఈ రాజకీయ నాటకానికి మౌన ప్రేక్షకుడిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ లోక్‌సభ నాయకుడు రాహుల్ గాంధీకి చేతిలో రాజ్యాంగం పట్టుకునే నైతిక హక్కు లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని పాటించకుండా రాజకీయ మేనేజ్‌మెంట్‌కు కాంగ్రెస్ పాల్పడుతోందని, భవిష్యత్తులో దీని ఫలితాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై తాము స్పష్టమైన ఆధారాలు సమర్పించినా, వాటిని స్పీకర్ పూర్తిగా విస్మరించారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాలపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

# కొత్త విద్యుత్ కనెక్షన్లలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో నివసించే వారు తమకు నచ్చిన విధంగా వ్యక్తిగత కనెక్షన్లు తీసుకోవచ్చు. ఒక కిలోమీటర్ లోపు ఉన్న అపార్ట్‌మెంట్‌కు నిర్దేశిత ఫీజు చెల్లిస్తే ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయకుండా విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. ఉదాహారణకు ఒక అపార్ట్‌మెంట్‌కు 20 మెగావాట్ల విద్యుత్ అవసరమనుకుంటే కిలోవాట్‌కు రూ.1,000 చొప్పున రూ.2లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అపార్ట్‌మెంట్ వరకు లైన్లు వేయడం, విద్యుత్ వైర్లను లాగడం, ట్రాన్స్‌ఫార్మర్ బిగించడం లాంటి అన్ని రకాల పనుల బాధ్యత డిస్కంలదే అని గెజిట్‌లో స్పష్టం చేశారు. అయితే ఒక కిలో మీటర్ కంటే ఎక్కువ ఉంటే మాత్రం పూర్తి ఖర్చు వినియోదగారులే భరించాల్సి ఉంటుంది. అపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటీలో నివసించే వారు వ్యక్తిగత కనెక్షన్లను తీసుకోవచ్చు. 150 కిలోవాట్ల లేదా అంతకన్నా ఎక్కువ కనెక్షన్ల కోసం వెచ్చించే వ్యయాన్ని తిరిగి రాబట్టుకోవచ్చని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిస్కంలకు 2020లో ఆదేశాలు జారీ చేసింది. కొత్త నిబంధనల వల్ల నష్టం జరిగిందని డిస్కంలు భావిస్తే తదుపరి ఏడాదిలో ట్రూఆప్ పిటిషన్లో వాస్తవంగా తమకు రావాల్సిన మొత్తాన్ని వసూలు చేసుకునే వెసులు బాటు కల్పించారు. కేంద్ర విద్యుత్ శాఖ తీసుకొస్తున్న సవరణల మేరకు తెలంగాణ డిస్కంల్‌లు ఏడాది కిందటే రెగ్యులేషన్‌ను సవరించాలని ఈఆర్‌సీని కోరాయి. ఈ మేరకే కొత్త నిబంధనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసిందని భావిస్తున్నారు.

# 'సర్' వల్లే 150 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

కలిశారు.

**చీఫ్ జస్టిస్‌కు ఫిర్యాదు**

ఈ అంశంపై వివరించేందుకు సమయం ఇవ్వాలని మమతా బెనర్జీ కోరగా, చీఫ్ జస్టిస్ ఆమెకు 15 నిమిషాల సమయం కేటాయించారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో 'సర్' వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె వివరించారు. ఈ అంశంపై ఇప్పటికే సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను త్వరితగతిన విచారించాలని కూడా కోరారు.

చీఫ్ జస్టిస్‌ను కలిసిన అనంతరం మమతా బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'సర్' ఒత్తిడి తట్టుకోలేక పశ్చిమ బెంగాల్‌లో 150 మంది మరణించారని, వారిలో ఒక ఎన్నికల అధికారి కూడా ఉన్నారని వెల్లడించారు. "పశ్చిమ బెంగాల్‌లో మాత్రమే సర్ ఎందుకు అమలు చేస్తున్నారు? అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాలు కనిపించడం లేదా? ఎన్నికల సంఘం బెంగాల్‌పై మాత్రమే బుల్డోజర్ ప్రయోగిస్తోంది. ఇతర రాష్ట్రాల్లో అనుమతించే పత్రాలను బెంగాల్‌లో తిరస్కరిస్తున్నారు" అని మమతా బెనర్జీ ఆరోపించారు.

**కోర్టులు జోక్యం చేసుకోవాలి**

ఈ అంశంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకుని పశ్చిమ బెంగాల్ ప్రజలకు రక్షణ కల్పించాలని మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. "ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలి. నాలుగు గోడల మధ్య న్యాయం ఏడుస్తోంది. మాకు ఎక్కడా న్యాయం జరగడం లేదు" అని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఇప్పటికే ఆరుసార్లు లేఖలు రాసినా, ఒక్కసారైనా సరైన సమాధానం రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**సుప్రీంకోర్టు నోటీసులు**

'సర్' అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ విధానాన్ని నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్, బెంగాల్ ప్రముఖ కవి జోయ్ గోస్వామి వంటి మేధావులు కూడా తీవ్రంగా వ్యతిరేకించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

- 1 కోటి రూపాయలతో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు..బుధవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 01,07,08,09,23,28, వార్డుల్లో గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు..అనంతరం 07,08,23 వార్డుల్లో పార్టీ కార్యాలయాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, వేములవాడలో మీ బిడ్డగా నేను ఎమ్మెల్యే గా ఉన్నాను పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు..

గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించరని,ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలన్నారు..రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని,ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు..

50 ఏళ్ల రాజన్న భక్తులు,పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని,ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు..

**తిప్పాపూర్ అభివృద్ధికి ప్రత్యేక కృషి**

వేములవాడ పట్టణానికి తిప్పాపూర్ ముక్కు లాంటిదని మనిషి కి ముక్కు ఎంత అందమో వేములవాడ కు తిప్పాపూర్ అలాంటిదని అన్నారు.. గతంలో తిప్పాపూర్ బస్ స్టాండ్ తరలిస్తాం అంటే నేను మొదటగా అడ్డుకున్నానని,బీజేపీ వారు కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని అన్నారు..ఇటీవల తిప్పాపూర్ లో 1 కోటి రూపాయలతో నూతన జంక్షన్ అభివృద్ధి చేస్తున్నామని,తిప్పాపూర్ బస్ స్టాండ్ ను త్వరలోనే నూతన శోభ సంతరించుకునేల అభివృద్ధి చేస్తామన్నారు.

**ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట**

గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు,మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశాం అన్నారు.. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,మేము రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు.దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ లో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు..

గతంలో పేద ప్రజలు నెలకు 1000 రూపాయల కరెంట్ బిల్లు కట్టే పరిస్థితి ఉండేదని మేము నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు..మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని అన్నారు.పట్టణ ప్రజలు మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ కి వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు,వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న ,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించలని పిలుపునిచ్చారు..

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లింగంపల్లి మధుకర్.

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బోనాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లింగంపల్లి మధుకర్ తన అనుచరులతో కలిసి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి తుల ఉమా, జిందం చక్రపాణి, గూడూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# 8వ వార్డులో క్రాంతి కుమార్ జోరు...

- వేములవాడలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు

**బలగం టీవీ, వేములవాడ:**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలోని 8వ వార్డులో భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)అభ్యర్థి,యువ న్యాయవాది కందుల క్రాంతి కుమార్ ప్రచారం జోరుగా సాగుతోంది.మంగళవారం అన్ని పార్టీల అభ్యర్థుల తుది జాబితా పూర్తి కావడంతో వేములవాడలో రాజకీయం వేడెక్కింది. ముఖ్యంగా 8వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్రాంతి కుమార్ కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. సేవకుడిగా వస్తున్న తనను వార్డు కౌన్సిలర్ గా మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆశీర్వదిస్తున్నారు. క్రాంతి కుమార్ చిన్న వయసులోనే రాజకీయం జీవితం ప్రారంభించి విద్యార్థి సంఘం నేతగా ఎదిగారు.ఆయన హయాంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేశారు.పేదల పట్ల ఎనలేని మమకారం కలిగిన క్రాంతి కుమార్ న్యాయ విద్యను అభ్యసించి మంచి వ్యక్తిత్వం గల న్యాయవాదిగా పేరు సంపాదించుకున్నారు. ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు.ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో గత మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర



అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించి తన సత్తా ఏంటో చూపించుకున్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందించిన ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై తాను బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తదనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తూ వారి నాయకత్వంలో కీలక నాయకుడిగా ప్రస్తుతం పని చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో పార్టీ టికెట్ తనకు కేటాయించడంతో బిఆర్ఎస్ అధిష్టానానికి క్రాంతి కుమారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలు,సంక్షేమం,అభివృద్ధిని ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతూ ఆయన సాగిస్తున్న ప్రచారం వార్డులో ప్రభంజనంలా మారింది.గతంలో ఇదే వార్డులో తన సతీమణి శ్రీలత ను కౌన్సిలర్‌గా గెలిపించుకొని వార్డులోని మౌలిక సదుపాయాలు, రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి అనేక రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడిగా క్రాంతి కుమార్ మంచి గుర్తింపు సంపాదించారు.ఆ అభివృద్ధిని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటూ, మరోసారి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రచారంలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా,సమస్య ఏదైనా తక్షణమే స్పందించే వ్యక్తిగా క్రాంతి కుమార్‌కు పేరుంది. ముఖ్యంగా యువతలో ఆయనకు ఉన్న క్రేజ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. యువత, మహిళలు, వృద్ధులు అన్న వర్గాల నుంచి స్వచ్ఛందంగా వస్తున్న మద్దతు బీఆర్ఎస్ శిబిరంలో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని క్రాంతి కుమార్ కోరుతున్నారు. “అభివృద్ధే నా లక్ష్యం… ప్రజలే నా బలం”అంటూ ఆయన ఇచ్చిన పిలుపు వార్డంతా మార్మోగుతోంది. 8వ వార్డులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న ఈ తరుణంలో అభ్యర్థిగా క్రాంతి కుమార్ విజయం ఖాయమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.




# సిరిసిల్లలో వాహన తనిఖీలు కట్టుదిట్టం..

- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద ఎస్ఎస్టీ తనిఖీల్లో రూ.1.40 లక్షల నగదు స్వాధీనం..
- సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ

**బలగం టీవీ, సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు అనగా 03-02-2026 సాయంత్రం తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన గాూ చెక్‌పోస్టులో వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఏపీ 03 బీజెడ్ 9740 నంబర్ గల కారును ఆపి పరిశీలించగా, కార్ డ్రైవర్ నందగిరి నాగరాజు తన వద్ద లెక్కలలో లేని అనుమానాస్పద నగదు రూ. 1,40,000/- తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆ నగదును ఎస్ఎస్టీ బృంద ఇన్‌చార్జ్ శ్రీకాంత్ పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. నగదు మూలం, ఉపయోగ ఉద్దేశ్యంపై తదుపరి విచారణ కొనసాగుతోందని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ తెలిపారు.



# గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమం

- సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో 1వ, వార్డులలోబూర బాలుని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం...

**బలగం టీవీ, సిరిసిల్ల**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటవ, వార్డులలో సిరిసిల్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ చేసిన మోసాలను ఓటర్లకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలని ఎతీం నాయకులు ప్రచారం చేశారు. వారి వెంట ఒకటవ వార్డ్ అభ్యర్థి బూర బాలు పాల్గొని ఓటర్లకు ఓటును అభ్యర్థిస్తూ కారు గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# దాచారం పాఠశాల పెయింటింగ్ విరాళం అందజేసిన స్ట్రీట్ కాస్ ఎన్జీఓ సంస్థ

**బలగం, టీవీ ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పెయింటింగ్ కొరకు ఒక లక్ష పదిహేను వేలు స్ట్రీట్ కాస్ IARE ENGINEERING COLLEGE HYDERABAD NGO సంస్థ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారంలో ఇన్చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి అధ్యక్షతన పాఠశాల పెయింటింగ్ కొరకు స్ట్రీట్ కాస్ ఎన్జీవో సంస్థ ఐఏఆర్ఈ కళాశాల హైదరాబాద్ విద్యార్థిని విద్యార్థులు(1,15000) ఒక లక్ష పదిహేను వేలు అందివ్వడం జరిగింది. గతంలో వీరు విద్యార్థిని విద్యార్థులకు హౌస్ డ్రెస్సెస్ మరియు షు లకు( 60000) అరవై వేలు ఇవ్వడం జరిగిందని అయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సేవాగుణం చేయడం చాలా గొప్ప విషయమని స్ట్రీట్ కాస్ ఐఏఆర్ఈ సంస్థ వారు అందించినటువంటి వస్తువులను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో పాసై పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని అదేవిధంగా స్ట్రీట్ కాస్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత విక్రం స్ట్రీట్ క్రాస్ అధ్యక్షులు ఆదిత్య, వైస్ ప్రెసిడెంట్ సాయినాథ్ రెడ్డి, చారితార్థ, అఖిల్ నవ్య,లాస్య, నైనిత మరియు ఉపాధ్యాయులు శ్రీను, సురేష్ శ్రీనివాస్,ఆనంద్,సంజీవ్, శ్రావణ్ పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో చేస్తున్న ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి బుధవారం పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.కౌంటింగ్ హాల్‌లో భద్రతా ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం చదును చేస్తున్న స్థలాన్ని సందర్శించారు. కళా మందిరం లోపల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కోసం ఎన్ని టేబుల్స్, అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థులకు కోసం చేస్తున్న ఏర్పాట్లను సందర్శిచారు. వాహనాల పార్కింగ్, క్రమబద్ధమైన రాకపోకలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. మీడియా సెంటర్ ఏర్పాటుపై సూచనలు చేశారు.పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు.



## పీఎం శ్రీ విద్యాలయాలపై ఇంచార్జి కలెక్టర్ సమీక్ష

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

పీఎం శ్రీ కింద ఎంపికైన విద్యాలయాలపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎం శ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక కాగా, విజ్ఞాన విహార యాత్రలు, యోగా శిక్షణ తరగతులు, సైన్స్ ఫెయిర్ తదితర అంశాలపై ఆయా విద్యాలయాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం వాటిపై జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వాటిపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలి..



- **100 శాతం ఫలితాలు రావాలి**
- **వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**
- **ప్రతి రోజూ స్లిప్ టెస్ట్ పెట్టాలి.. దానిపై సమీక్ష చేయాలి**
- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యాలయాల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్ లతో సమీక్ష**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల హెచ్ఎంలు, బాధ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డీఈఓ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలోప్రభుత్వ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మొత్తం 4,405 మంది విద్యార్థులు చదువుతున్నారని, మార్చి 14 వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గత ఏడాది అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు.. ఎందరు పాస్ అయ్యారు.. ఎందరు ఫెయిల్ అయ్యారు.. దానికి కారణాలు ఏంటో అనే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన దశ అని అన్నారు. ఈ దశలో చిన్న నిర్లక్ష్యం కూడా విద్యార్థుల జీవితంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను పూర్తిగా అర్థం చేసుకుని అంకితభావంతో పని చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులను సామర్థ్యాల ఆధారంగా విభజించి, బలమైన విద్యార్థులు, సగటు విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, రోజువారీగా అదనపు బోధన తరగతులు, రిమీడియల్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. రేపటి నుంచి పరీక్షల వరకు రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షల వరకు నిరంతర శిక్షణ అందించాలని పేర్కొన్నారు. పరీక్షల భయాన్ని విద్యార్థుల నుంచి తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సాహకరంగా వ్యవహరించాలని అన్నారు. మోడల్ ప్రశ్నాపత్రాలు, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలతో విద్యార్థులకు విస్తృతంగా అభ్యాసం చేయించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని సమీక్షించి, మార్కుల్లో మెరుగుదల కనిపించని చోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతరం గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా మాట్లాడి, విద్యార్థులను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల చదువు, ప్రగతి, లోపాలపై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అందరి సహకారంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. జిల్లాలోని ప్రతి పాఠశాల ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని, అవసరమైన మార్గనిర్దేశనం అందించాలని ఆదేశించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.

### ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలి

జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర విద్యార్థులతో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి స్కూల్ లో ఎందరు విద్యార్థులు అర్హత కలిగి ఉన్నారో చూడాలని, వారికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు, బ్యాంక్ ఖాతాలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల నుంచి వచ్చేలా, ఆన్లైన్లో అప్లై చేసేలా ప్రతి స్కూల్ నుంచి ఒక ఉపాధ్యాయుడికి బాధ్యత అప్పగించి పనిని పూర్తి చేయించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎంఈఓలు, డీసీఓలు, ప్రిన్సిపాల్ లు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.




# అందరికీ సమాన అవకాశాల కల్పన

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం కార్యక్రమాల నిర్వహణ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పలు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని వివరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా తమ కార్యాలయంలోని అటెండర్ నుంచి అన్ని స్థాయిల అధికారులకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాల పేద, బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ ఫలాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదివే అవకాశం వచ్చిన విద్యార్థులు మంచిగా అభ్యసించి, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత ఉద్యోగాలు, స్థానాల్లో స్థిరపడి తమ ప్రాంతంలోని వారికి ఆదర్శంగా నిలువాలని పిలుపు నిచ్చారు. ఈ ఏడాది యూనైటెడ్ బై యూనిక్యూ అనే నినాదంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని వైద్యశాలల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోగ నిర్ధారణ జరిగితే ఉన్నత దవాఖానల్లో వైద్యం, మందులు అందిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ అంటూ వ్యాధి కాదని, వారిని చేరదీసి వైద్య సహాయం అందించాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాల్లో అన్ని వర్గాలతో ముందుకు వెళ్ళాలనేది ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూడాలని సూచించారు. క్యాన్సర్ పై డాక్టర్ హారిక వివరించారు. పొగాకు ఉత్పత్తులు, తినే.. మద్యం తాగేవారికే ఎక్కువగా క్యాన్సర్ వస్తుందని తెలిపారు. అలాగే రెడీమేడ్ ఫుడ్స్, ఎక్కువ ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. రోజు వారి ఆహారంలో కూరగాయలు, పండ్లు తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. క్యాన్సర్ నిర్ధారణ, వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అనంతరం సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఎస్టీ సంక్షేమ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సీపీఓ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

- **క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్**
- **హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -04**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను గడువులోగా పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.



వీడియో కాన్ఫరెన్సలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, రైల్వే, ఫారెస్ట్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలింపు

**ఇద్దరు అరెస్టు**

**బలగం టీవి, హైదరాబాద్**

ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చందానగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 39 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.19.50 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని కొల్లాపూర్‌కు చెందిన శివ, రాహుల్ శరత్ సొంతూరులో సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారం చేస్తున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడాలని నిర్ణయించుకున్న వారు, ఈ క్రమంలో ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు వెళ్లి 39 కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. ఆ గంజాయిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు భువనేశ్వర్ నుంచి రైలు మార్గంలో హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి ఎస్ఓటీ పోలీసులు లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద నిఘా ఏర్పాటు చేసి, శివ, రాహుల్‌లను పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని చందానగర్ పోలీసులకు అప్పగించారు.